# సీఎం జగన్‌తోనే సంక్షేమం

## క్లుప్తంగా

### ఘనంగా సత్యసాయిబాబా 98వ జయంతి వేడుకలు



**విజయపురిసౌత్:** సత్యసాయిబాబా 98వ జయంతి వేడుకలను విజయపురిసౌత్‌లోని సత్యసాయి ప్రేమ మందిరంలో ఆలయ ధర్మ కర్త కె.శ్రీహరిప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు హనుమంతాచారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 500 మందికి అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో జానారెడ్డి, గొంతిన సాయి, డీఈ వెంక టసుబ్బయ్య, రామకృష్ణ, రాజేష్ పాల్గొన్నారు.

### వైస్ చైర్మన్ ఇంటిని పరిశీలించిన ఎస్ఐ



**గురజాల :** నగర పంచాయతీ వైస్ చైర్మన్ షేక్ బడేజానీ ఇంటిని ఎస్ఐ బి.అనంతకృష్ణ గురు వారం పరిశీలించారు. మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు బడేజానీ ఇంటిపై దాడి చేసిన సంగతి విదితమే. ఈ దాడికి సం బంధించిన విషయాలను తెలుసుకునేందుకు ఆ ప్రాంతంలోని సీసీ ఫుటేజీలను పరిశీలించి ఆ ప్రాంతం వారిని విచారించారు.

### గో సంరక్షణశాల ప్రారంభించిన పిన్నెల్లి

**రెంటచింతల:** అన్ని దేవతలకు నిలయమైన గోమాతలకు గో సంరక్షణశాలను ప్రాచీనమైన సత్రశాల గంగా భ్రమరాంబ సమేత మల్లిఖార్జు నస్వామి దేవస్థానం సమీపంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురు వారం కుంటిమల్లారెడ్డి అఖిలభారత రెడ్ల అన్నదాన సత్రంలో ఏర్పాటు చేసిన నూతన గో సంరక్షణశాలను ఆయన ప్రారంభించి మాట్లా డారు. హిందువులు అమితంగా ఆరాధించే గోమాతలను సంరక్షించేందుకు మానవతా దృ క్పథంతో పాటు సేవాదృక్పథం ఉండాల న్నారు. రెడ్ల సత్రం అధ్యక్షులు పులి ఓబుల్‌రెడ్డి, సత్రం కమిటీ సభ్యులు నెవలి సీతారామిరెడ్డి, మందలపు వెంకటరెడ్డి, జెడ్పీటీసీ నవులూరి భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, పత్తి కోటిరెడ్డి, గాదె వీరారెడ్డి, బరువు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

### వృద్ధులకు బియ్యం, దుస్తులు పంపిణీ



**వెల్దుర్తి:** పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం, గుం డ్లపాడు గ్రామ ఎస్సీ కాలనీ హౌస్ ఆఫ్ ద చర్చి వద్ద వివేకానంద చారిటబుల్ ట్రస్టు వ్యవ స్థాపక అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి ఆధ్వ ర్యంలో పేద వృద్ధులకు బియ్యం, దుస్తులు పం పిణీ చేయటం హర్షణీయమని ఎస్ఐ వి.శ్రీహరి అన్నారు. ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు రాయనూతల సురేష్ అధ్యక్షతన గురువారం జరిగిన కార్యక్రమంలో స్థానిక చర్చి పాస్టర్ కుక్కమూడి యోహాన్ పాల్గొని మాట్లాడారు. పేదలకు ఇలాంటి సేవలు చేయ టం సంతోషకరమన్నారు. కరోనా సమయం లో పోలీసు శాఖ వారికి భోజనం, మంచినీరు అందించిన గోవిందరెడ్డి అభినందనీయుడ న్నారు. మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ నా ప్రాణమున్నంత వరకు పేదలకు సేవ చేస్తానన్నారు. వెనుకబడిన పల్నాటి ప్రాంతం లోని గ్రామీణ ప్రాంతాలలో అనాథలకు సేవ చేయటం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో గురజాల డివిజన్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యుడు కొమ్ము బొంగురు, డేగల సైదిరాజు, ఆదిరాల ఆదాం, యువకులు,వృద్ధులు పాల్గొన్నారు.

### గుండెపోటుతో ఎస్ఈబీ ఎస్ఐ మృతి



సుబ్బారావు (ఫైల్)

**విజయపురిసౌత్:** మాచర్ల నియోజకవర్గంలోని విజ యపురిసౌత్ టీ-జంక్షన్ వద్ద ఉన్న స్పెషల్ ఎన్ఫో ర్స్‌మెంట్ బ్యూరో చెక్ పోస్ట్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న పీవీ సుబ్బారా వు(50) గురువారం గుండెపోటుతో మృతి చెం దారు. వివరాలు.. ఎస్ఐ సుబ్బారావు చెక్‌పోస్ట్‌లో విధులు నిర్వహిస్తున్న సమయంలో గుండెపోటుకు గురయ్యారు. గమనించిన ఎస్ఈబీ సీఐ వై వెంక టేశ్వరావు 108కి సమాచారం అందించి నాగార్జున సాగర్ హిల్‌కాలనీలోని కమలానెహ్రూ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం పిడుగురాళ్ళ ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం మెరుగైన చికిత్సకు గుంటూరు తరలిస్తుండగా మార్గంమధ్యలో మృతిచెందారు. సుబ్బారావు గత రెండున్నరేళ్లుగా చెక్‌పోస్ట్‌లో విధులు నిర్వహిస్తు న్నారు. మృతుడుకి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఆయన మృతిపట్ల ప్రభుత్వ విప్ పీఆర్కే, వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పీవీఆర్, మాచర్ల ఎంపీపీ తనయుడు బూడిద శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు గోపిరెడ్డి, మాచర్ల ఎస్ఈబీ సీఐ ప్రసాద్‌రెడ్డి, విజయపురిసౌత్ ఎస్ఐ అనిల్‌కుమార్ రెడ్డి, ఏఎస్ఐ మస్తాన్‌వలి, నెల్లూరి ఎక్సైజ్ ఎస్ఐ శ్రీహరి సంతాపం వ్యక్తం చేశారు.

---

### మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి

**పిడుగురాళ్ల:** రాష్ట్రంలోని ప్రజలందరు ఆర్థికంగా ఎదగాలని కృషిచేస్తున్న నేత మన రాష్ట్ర ముఖ్యమం త్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి తెలిపారు. పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ 1వ సచివాలయంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కు తుందన్నారు. ఒక పక్క సంక్షేమంతో పాటు అభివృ ద్ధి కూడా చేపడుతూ రాష్ట్ర ప్రజల హృదయాలను దోచుకున్న నాయకుడు మన ప్రియతమ ముఖ్యమంతి అని అన్నారు. ముందుగా వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించి అనంతరం సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు నంద్యాల ఆంజనే యలు, బాబు, కత్తెరపు వాసుదేవరరెడ్డి, ఉప్పుదేవి వెంకటేశ్వర్లు, జూలకంటి శ్రీనివాసరావు, నాయకులు ఇర్ల గురస్వామి, సచివాలయ సిబ్బం ది, వలంటీర్లు, వైఎస్సార్ నాయకులు పాల్గొన్నారు.



పిడుగురాళ్లలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్క రిస్తున్న మున్సిపల్ వైస్‌చైర్మన్ కొమ్ము ముక్కంటి



సంక్షేమ, అభివృద్ధి పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు

#### జగనన్నే మళ్లీ సీఎం కావాలి

**దాచేపల్లి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మళ్లీ జగనే సీఎం కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని ముత్యాలంపాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కి జగ నన్నే ఎందుకు కావాలనే కార్యక్రమం గురువారం నిర్వహించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఆగకుండా కొనసాగి ప్రజలకు మేలు జరగాలంటే మళ్లీ జగనన్నే సీఎం కావాలని ప్రజలు అంటున్నారని ఆయన చెప్పారు. మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ గొట్టిముక్కల పెదహనిమిరెడ్డి, సర్పం చ్ నెమలికొండ వెంకటచారి, ఎంపీటీసీ పొస వెంక టనాగయ్య, మాజీ సర్పంచ్‌లు బాసిపాగు రాం బాబు, పాలడుగు జానేసు పాల్గొన్నారు.

#### పార్టీలకతీతంగా...

**కారెంపూడి:** పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి పేదవా డికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 99 శాతం హామీలను నెరవే ర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రె డ్డికే దక్కుతుందని ఈ నేపథ్యంలో పేదలకు మరిం తగా మేలు చేసేందుకు మళ్లీ జగనన్నే సీఎం కావా ల్సిన అవసరం ఉందని కారెంపూడి మండల టీమ్ ప్రతినిధులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలం లోని లక్ష్మీపురం, మిరియాల గ్రామాలలో ఆంధ్రప్ర దేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం గురు వారం రాత్రి నిర్వహించారు. ముందుగా ఆ గ్రామాల సచివాలయాల ఆవరణలో పార్టీ జెం డాను, సంక్షేమ పథకాల బోర్డులను ఆవిష్కరిం చారు. అనంతరం గ్రామాలలోని ఇళ్లకు వెళ్లి ప్రతి కుటుంబానికి సగటున రూ.2.5 లక్షలకుపైగా లబ్ధి చేకూర్చిన జగనన్నకే మద్దతు తెలపాలని కోరారు. నువ్వే మా భవిష్యత్తు జగనన్న కరదీపికలను పం పిణీ చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు కె.సుబ్రమ ణ్యం, జేసీఎస్ కన్వీనర్ ఎ.వెంకటేశ్వరరెడ్డి, ఎంపీపీ ఎం.శారదాశ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ షఫీ, వైస్ ఎం పీపీ బి.అల్లయ్యసావిత్రి, సర్పంచ్‌లు బి.ఏడుకొం డలు, షేక్ బాలసైదులు, ఎంపీటీసీ కొమ్మిరెడ్డి విజ యగురవారెడ్డి, ఉప సర్పంచ్ దారెడ్డి ప్రభాకరరెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ జక్కిరెడ్డి నాగి రెడ్డి మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

#### సీఎం జగన్‌తోనే సంక్షేమాభివృద్ధి సాధ్యం

**మాచవరం:** సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమతుందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య అన్నారు. మండలం లోని మోర్జంపాడు గ్రామ సచివాలయం-1లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం గురువారం నిర్వహిం చారు. ముందుగా సంక్షేమ, అభివృద్ధి పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రతి ఇంటికీ సంక్షేమాన్ని అం దించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు.



ముత్యాలంపాడులో జగనన్నే ఎందుకు కావాలనే కార్యక్రమం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



తాళ్ళపల్లిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న సీనియర్ నాయకులు శ్రీనివాసరావు.

నవరత్నాలు, వలంటీర్, సచివాలయ వ్యవస్థలు, ఆర్బీకేల ద్వారా ప్రతి కుటుంబానికి మేలు జరిగింది కాబట్టే రాష్ట్రానికి మరలా సీఎంగా జగన్ కావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లతో కలిసి ఇంటిం టికీ కరపత్రాలు అందించారు. ఎంపీడీఓ వరప్ర సాద్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ డి.లక్ష్మిరెడ్డి, జెడ్పీటీసీ శివాయాదవ్, వైస్ ఎంపీపీ నన్నే షైదా, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ బ్రహ్మారెడ్డి, వైఎ స్సార్ సీపీ జిల్లా కార్యదర్శి జి.వెంకట నరసింహా రెడ్డి, మండల నాయకులు ఎ.నరసింహారెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

#### పేదల అభివృద్ధి, సంక్షేమమే జగనన్న లక్ష్యం

**మాచర్ల రూరల్:** పేదలను ఆదుకొని వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని, ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశంలోని పలు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని మండల పార్టీ సీనియర్ నాయకులు బూడిద శ్రీనివాస రావు అన్నారు. గురువారం మండలంలోని తాళ్ళ పల్లి గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం లో ఆయన మాట్లాడారు. దేశ రాజకీయ చరిత్రలో ఏ నాయకుడు నేరుగా సంక్షేమ లబ్ధిని ప్రజల ఖాతాల్లో జమ చేయలేదని, పారదర్శకం గా పథకాలు అమలు చేసిన ఏకైక నేత సీఎం జగనే అని కొనియాడారు. జెడ్పీటీసీ సభ్యులు మండ్లి పెద మల్లుస్వామి, జేసీఎస్ కన్వీనర్ శేరెడ్డి వీరారెడ్డి, సర్పంచ్‌లు యండ్ర గాలయ్య, జూకూరి వెంకట్రామయ్య, పి.చిన మల్లయ్య, ఓ.జయప్రకాష్‌రెడ్డి, పార్టీ నాయకులు ఎ.చంద్రా రెడ్డి, గౌరీశంకర్‌రెడ్డి, బ్రహ్మం, నాయక్, శ్రీనునా యక్, వై.బ్రహ్మం యాదవ్, గొర్రెల పెంపకం దార్ల సంఘం జిల్లా చైర్మన్ బి.సైదులు, ఎం.శ్రీను తదితరులున్నారు.

### రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జగనే కావాలి

**వెల్దుర్తి:** రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెం దాలంటే సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డే ఉండాలని మాచర్ల మార్కెట్ మాజీ చైర్మన్ పల్లపాటి గురు బ్రహ్మం గురువారం అన్నారు. మండలంలోని గొట్టిపాళ్ళ సచివాలయ పరిధిలోని గొట్టిపాళ్ళ, మరసపెంట గ్రామాలలో రాష్ట్రానికి సీఎం జగనే ఎందుకు కావాలి కార్యక్రమం జరిపారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్నా రన్నారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేసి సం క్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు కేతావత్ రూప్లీ బాలునాయక్, మండల పరిషత్ ఉపాధ్య క్షుడు ఎ.సంజీవరెడ్డి, గ్రామ సర్పంచ్ ఎం.అ చ్చయ్య, జేసీఎస్ కన్వీనర్ బి.అంజిబాబు, వైఎ స్సార్‌సీపీ నాయకులు సీహెచ్ ఆదినారాయణ, డి.శ్రీనివాసరెడ్డి, పి.వెంకటనారాయణ, మాజీ సర్పంచ్ కె.రామాంజనేయులు, మరసపెంట సర్పంచ్ రవీంద్ర నాయక్, టి.ఆంజనేయులు, ఇన్నయ్య, బాల గురవయ్య, వలంటీర్లు, గృహ సారథులు, నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు పాల్గొన్నారు.



గొట్టిపాళ్ళలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న నాయకులు

### ఆడుదాం ఆంధ్రా అవగాహనా ర్యాలీ



మాచవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

**మాచవరం:** విద్యార్థులు ఆటల్లో రాణిస్తే మంచి గుర్తింపు లభిస్తుందని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లక్ష్మిరెడ్డి అన్నారు. మండ లంలోని మోర్జంపాడు, గంగిరెడ్డిపాలెం, మాచ వరం గ్రామాల సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్రా-కులగణనపై గురువారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయి ఆటల పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యా ర్థులు మండల, జిల్లా స్థాయిలో ఆడేందుకు అవకాశం ఉంటుందన్నారు. కులగణన సర్వే పట్ల ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయ మన్నారు. కులగణనపై సచివాలయ సిబ్బం ది, వలంటీర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శివాయాదవ్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చౌదరి సింగ రయ్య, ఎంపీడీఓ వరప్రసాద్, వైస్ఎంపీపీ నన్నేషైదా, ఆయా గ్రామాల సర్పంచులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

### చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవాలి



**గురజాల :** చిన్నారులు మంచి పోషకాలతో కూడిన ఆహారం తీసుకుని ఆరోగ్యంగా ఉం డాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వై రత్నకుమారి అన్నారు. మండల పరిధిలోని గోగుల గ్రామం లో పాఠశాలలో బాలల హక్కుల వారోత్స వాలు గురువారం నిర్వహించారు. ఈ సం దర్భంగా విద్యార్థులకు బాలల హక్కులపై అవగాహన కల్పించారు. సమాజంలో బాలి కలు ఏ విధంగా నడుచుకోవాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యక ర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరికలు

**కారెంపూడి:** మండలంలోని పెదకొదమగుండ్ల గ్రామ శివారు బ్రహ్మనాయుడు కాలనీకి చెందిన పది కుటుం బాల వారు టీడీపీని వీడి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నె ల్లి రామకృష్ణారెడ్డి (పీఆర్కే) సమక్షంలో గురువారం వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పీఆర్కే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వారికి పీఆర్కే పేరు పేరునా అభినందనలు తెలిపారు. అందరం కలసి కట్టుగా పని చేసి రానున్న ఎన్నికలలో మరో సారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమం త్రిగా చేసుకుందామన్నారు. పేదల అభ్యున్నతి సీఎం జగన్ నాయకత్వంలోనే సాధ్యమని స్పష్టమైందని, గడచిన నాలుగేన్నరేళ్లలో పేదల జీవన ప్రమాణాలు పెరిగాయని పేద మధ్యతరగతి పిల్లలకు నాణ్యమైన విద్య అందుతోందన్నారు. అలాగే వైద్యం కూడా పేదల ఇంటి ముంగిటే అందిస్తూ పాలనలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింద న్నారు. ఈ కార్యక్రమాలు ఇలాగే కొనసాగేందుకు సీఎం జగన్ నాయకత్వాన్ని బలపరుద్దామని ఆయన పిలుపునిచ్చారు. కారెంపూడి ఎంపీపీ మేకల శారదాశ్రీ నివాసరెడ్డి, పార్టీ మండల నాయకుడు మందాళ్ల అంజి రెడ్డి మాజీ సర్పంచ్ అల్లు వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో ప్రభుత్వ విప్ పిన్నెల్లి

## వైభవంగా స్పటిక శివలింగం ప్రతిష్ట మహోత్సవం

**సత్రశాల(రెంటచింతల):** గంగా భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి దేవస్థానంలో కార్తీక ఏకాదశి గురువారం ఉదయం 10.58 గంటలకు భక్తిశ్రద్ధలతో వైభవంగా స్పటిక శివలింగ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించారు. దేవస్థానం ఆవరణలోని అభిషేక మండపంలో ప్రధాన అర్చకులు చిట్టేలా శివశర్మ నేతృ త్వంలో ఆరుగురు వేదపండితులు స్పటిక శివలింగ ప్రతిష్ఠాపన నిర్వహించారు. ఈ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షులు, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ బద్దూరి బ్రహ్మారెడ్డి, ఈవో బుర్రి నెవలిరెడ్డి, ప్రధాన అర్చకులు శివశర్మ పూర్ణకుంభం తో, మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. మల్లిఖార్జునస్వామివారికి, భ్రమరాంబికా దేవి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీఆర్కే ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం స్థానిక పరాశక్తి సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం వారు 5 వేల మంది భక్తులకు ఏర్పాటు చేసిన మహాన్నదాన కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెట్టి పాలెం సర్పంచ్ దావులూరి ఉదయకుమారి రమేష్, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్య క్షులు గొట్టం బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.



సత్రశాల దేవస్థానంలో స్పటిక శివలింగానికి ప్రత్యేక పూజల్లో ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

### జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం



జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు నాగ దస్తగిరమ్మను సన్మానిస్తున్న దృశ్యం

**దాచేపల్లి :** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు పొందిన జీ నాగదస్తగిరమ్మను యూటీ ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. నారాయణపురంలోని యూటీఎఫ్ కార్యాల యంలో నాగ దస్తగిరమ్మను సన్మానించి అభి నందించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయసారధి, కార్యదర్శి వట్టిపు నాగేశ్వరరావు, మండలశాఖ అధ్యక్షుడు పి.రాజారావు, ప్రధాన కార్యదర్శి తగరం ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

### వరిలో సస్యరక్షణ చేపట్టాలి

**క్రోసూరు:** క్రోసూరు, ఎర్రబాలెం, అందుకూరు గ్రామాల్లో వరి పంటను ఏవో వేణుగోపాల్ క్షేత్రస్థాయిలో సందర్శించి సస్యరక్షణకు పలు సూచనలు చేశారు. మండలంలో 1700 ఎకరా లలో వరి సాగు జరుగుతుందని, వరిపైరు ప్రస్తుతం పాలుపోసుకునే దశలో, గింజ గట్టి పడే దశలో ఉందని తెలిపారు. ఆకుముడత, సుడిదోమ, తెగుళ్లు, పొడతెగుళ్లు ఆశించే అవకాశం ఉందని వాటి నివారణకు వాడాల్సిన మందులను తెలియజేశారు.

## పేదవారి కలలను ప్రభుత్వం సాకారం చేస్తోంది



వైఎస్సార్‌సీపీ కండువాలకు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

### ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

**దాచేపల్లి :** ప్రతి పేదవాడి కలను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సాకారం చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. నారాయణపురం ఆర్ అండ్ బీ బంగ్లాలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా 63 జగనన్న కాలనీలు నిర్మించామని, రూ.400 కోట్ల విలువ చేసే 22వేల ఇంటి పట్టాలు నిరుపేదలకు అందించామని చెప్పారు. నగర పంచాయతీలో ఇంకా అర్హులైన 1700 మందికి ఇంటి పట్టాలను డిసెంబర్‌లో ఇస్తామని తెలిపారు. మైనార్టీల చిరకాల కోరికగా నిలిచిన షాదీఖానాను కోటి రూపాయలతో నిర్మిం చామని, వచ్చే వారంలో ప్రారంభోత్సవం చేస్తామని వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలు చేపట్టామని, కాపుల కోసం రూ.50 లక్షలతో కమ్యూనిటీ హాలు నిర్మిం చేందుకు నిధులు మంజూరు చేయించామని వివ రించారు. తాగునీటి పనులను తొమ్మిది నెలల్లో పూర్తి చేసి ప్రజలకు తాగునీరు అందిస్తామన్నారు. గామాలపాడు ప్రజలకు కృష్ణా జలాలు అందించేం దుకు రూ.2 కోట్ల నిధులు మంజూరు చేయించామ ని, నెల రోజుల్లో పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య, వైస్ చైర్మన్లు షేక్ ఖాదర్‌బాషా, కొమెరబత్తిన విజయ్ కుమార్, మాజీ సర్పంచ్‌లు మందపాటి రమేష్‌రెడ్డి, బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, పార్టీ మండల, పట్టణ కన్వీనర్లు కోట కృష్ణ, షేక్ సుభానీ, సొసైటీ అధ్యక్షుడు బత్తుల లింగారెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు కాసర్ల నరసింహారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీ టీసీలు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

#### వైఎస్సార్‌సీపీలో చేరిన 52 కుటుంబాలు

**దాచేపల్లి :** టీడీపీకి చెందిన 52 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. నగర పంచాయతీ పరి ధిలోని 15వ వార్డుకి చెందిన 52 కుటుంబాల వారిని స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి వైఎస్సా ర్‌సీపీలోకి ఆహ్వానించి నారాయణపురం ఆర్‌అం డ్‌బీ బంగ్లాలో గురువారం కండువాలు కప్పారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నిరుపేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి తాము టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరామని, స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి బాగుందని వారు చెప్పారు. పార్టీలో చేరినవారంద రికి సముచిత స్థానం కల్పిస్తామని, ప్రభుత్వ పథ కాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కాసు తెలిపారు. ప్రతి ఒక్కరు కష్టపడి పార్టీని బలో పేతం చేసి రాబోయే ఎన్నికల్లో మరోసారి గెలిపిం చాలని ఆయన కోరారు. పార్టీలో చేరిన వారిలో ఎం .జమాల్‌సైదులు, ఎం.పెద్దహుస్సేన్, ఎం.జాన్ సైదులు, ఎం.ఆంజనేయులు, ఎ.వెంకటేశ్వర్లు, కె.వెంకటేశ్వర్లు, కె.సమ్మక్క, వి.పెద బాలసైదులు తదితరులున్నారు. నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య, మాజీ సర్పంచ్‌లు బి.విజయ్ కుమార్‌రెడ్డి, ఎం.రమేష్‌రెడ్డి, మాజీ చైర్మన్ ఎం.పు న్నారావు, వైస్ చైర్మన్లు కె.విజయ్‌కుమార్, షేక్ ఖాదర్‌బాషా, పార్టీ పట్టణ, మండల కన్వీనర్లు షేక్ సుభానీ, కోట కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ జాకీర్ హుస్సేన్, సొసైటీ అధ్యక్షుడు బి.లింగారెడ్డి, ఆనం ద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ముంగిటకే ప్రభుత్వ వైద్యం

- రూ.2 కోట్లతో నాడు-నేడు పనులు పూర్తి
- వెనుకబడిన పల్నాటి ప్రాంతంలో వైద్యానికి ప్రాధాన్యత



ఉప్పలపాడులో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవంతి

**వెల్దుర్తి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య రంగానికి ఎంతో ప్రాధాన్యతనిస్తూ పేద ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధతో వెనుకబడిన పల్నాటి ప్రాం తంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నూతనంగా నిర్మించేందుకు రూ.2 కోట్లు మంజూరు చేసి వైద్య శాల భవనాన్ని పూర్తి చేశారు. మండలంలోని ఉప్పల పాడు గ్రామంలో 1961లో అప్పటి మాచర్ల సమితి ప్రెసిడెంట్ తాడి పకీరారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేం ద్రానికి 3 ఎకరాల భూమిని ఆసుపత్రి నిర్మాణానికి విరాళంగా ఇచ్చారు. ఆ భూమిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సిబ్బందికి నివాస గృహాలు నిర్మించారు. కాగా ప్రస్తుతం అవి శిథిలావస్థకు చేరుకోవటంతో రోగులకు అసౌకర్యం కలుగుతుంది. విషయం తెలు సుకున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లటంతో 2021లో నాడు-నేడు పనుల కింద రూ.2 కోట్లు మంజూరు చేశారు. భవన నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవా నికి సిద్ధంగా ఉంది. గతంలో ఇక్కడ కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు కూడా నిర్వహించేవారు. భవనం శిథిలావస్థకు చేరుకోవటం, పరికరాలు మర మ్మతులకు గురి కావటంతో ఆపరేషన్లు ఆపేశారు. జిల్లాకు మారుమూల ప్రాంతం కావటంతో పేద ప్రజలు, గిరిజనులు అధికంగా ఉండటంతో ఇక్కడ వైద్యానికి అధిక సంఖ్యలో రోగులు వచ్చేవారు. ఈ భవనం ప్రారంభమయితే ఇక్కడే ఆపరేషన్లతో పాటు అన్ని రకాల రోగాలకు వైద్యం అందుతుంది.

### నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణం అభినందనీయం



ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెనుకబడిన పల్నాటి ప్రాంతంలో ఉండటంతో ఇక్కడకు రోగులు అధిక సం ఖ్యలో వస్తున్నారు. వైద్యశాల శిథిలావస్థకు చేరుకోవటం తో, సరైన పరికరాలు లేకపోవటంతో సాధారణ సేవలం దిస్తున్నాం. గతంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశారు. నూతన వైద్యశాలలో అన్ని రకాల పరికరాలు వస్తే రోగులకు మరింత సౌకర్యంగా ఉంటుంది. అన్ని రకాల వైద్యాలు అందిం చటానికి అవకాశముంది.

డాక్టర్ బి.శ్రీరామ్, పీహెచ్‌సీ వైద్యులు, ఉప్పలపాడు

### నూతన ఆసుపత్రి నిర్మించటం సంతోషకరం..



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజలకు మరింతగా వైద్య సేవలందించేందుకు రూ.2 కోట్ల నిధులతో కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని నిర్మిం చారు. ఈ వైద్యశాలలో అన్ని పరికరాలు వస్తే పేద ప్రజలకు మేలు జరుగుతుంది. వెనుకబడిన పల్నాటి ప్రాంతంలో మెరుగైన వైద్యమందించటానికి ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించటం సంతోషం.

డి. కిరణ్, స్థానికుడు, ఉప్పలపాడు

## స్వామియే శరణం అయ్యప్ప

### అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన నగర పంచాయతీ

**గురజాల :** ఓం శ్రీ స్వామియే ....అన్నదాన ప్రభవే శరణమయ్యప్ప అంటూ భక్తులు చేసిన హరిహరసు తిని శరణుఘోషతో గురజాల నగర పంచాయతీ పులకించింది. నగర పంచాయతీ పరిధిలోని జంగమ హేశ్వరపురం టీటీడీ కళ్యాణ మండపంలో వైఎస్సార్ సీపీ ఆర్యవైశ్య నాయకుడు పోలా సతీష్ ఆధ్వర్యంలో భారీ అయ్యప్ప పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. ఓం..ఓం..అయ్య ప్ప..ఓంకార రూప అయ్యప్ప అంటూ అయ్యప్ప మాలధారులు పూజలో పాల్గొన్నారు. గురుస్వామి కలశ పూజ నిర్వహించారు. మొట్టు మొట్టుకు ఒక్కో మంత్రం పఠిస్తూ కర్పూరంతో పడిని వెలిగించారు. అనంతరం అయ్యప్పస్వామికి 12 రకాల అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మం డపంపై స్వామి వారికి పూజా కార్యక్రమాలు చేప ట్టారు. ఈ పడిపూజ మహోత్సవంలో ఎమ్మెల్సీ జం గా కృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్య దర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి, నగర పంచాయతీ వైస్ చైర్‌పర్సన్ పోలు పవన్మయి వీరారెడ్డి, పోలు వెం కటరెడ్డి, అమరారెడ్డి, ఇష్టకామిరెడ్డి, పాల్గొన్నారు.